COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 18 ఫిబ్రవరి, 2023.

**ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, అదాని నిర్వహణలోని గంగవరం పోర్టుతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలి.**

**ఐఒసి ఎగుమతి, దిగుమతుల అవినీతిపై జ్యుడీషియల్ కమిషన్ వేయాలి.**

**– సిపిఐ(యం) డిమాండ్**

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఒసి) తన ఎల్‌పిజి గ్యాస్ దిగుమతుల కోసం అదానీ నిర్వహణలో ఉన్న గంగవరం పోర్టుతో చేసుకున్న ఒప్పందంలో ఆర్థిక నష్టం, అక్రమాలు చోటు చేసుకున్నందున కేంద్ర ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తున్నది.

ఇప్పటి వరకు ఐఒసి ప్రభుత్వ రంగంలో ఉన్న విశాఖ పోర్టు నుండి దిగుమతి చేసుకుంటున్నది. ఇప్పుడు దాన్ని కాదని ఇటీవలే అదానీ చేతిలోకి వెళ్ళిన గంగవరం పోర్టుతో కనీసం టెండర్లుకూడా పిలవకుండా ఒప్పందం చేసుకున్నారు. అంతేకాక ఈ ఒప్పందంలో ఎల్‌పిజి దిగుమతి చేసుకున్నా, చేసుకోకపోయినా డబ్బులు చెల్లించాలన్న (టేక్ ఆర్ పే) క్లాజు ఉన్నట్లు అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్‌జోన్ లిమిటెడ్ (ఏపిఎస్ఈజెడ్ఎల్) తన ఇన్వెస్టర్ కాల్ సందర్భంగా స్పష్టం చేసింది. అయినా తాము అటువంటి క్లాజులు అంగీకరించలేదని, ఈ ఒప్పందానికి చట్టబద్ధంగా కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని ఐఒసి బుకాయిస్తున్నది. డెమరేజి ఛార్జీలు తప్పుతాయని, మెరుగైన సౌకర్యాలు అని సాకులు చెబుతోంది. ఈ కాంట్రాక్టు చేసుకోవడంలో అవినీతి జరిగిందని ప్రతిపక్షాలు ఆధారాలతో సహా చెబుతున్నా మోడీ ప్రభుత్వం నోరు మెదపడం లేదు. ప్రభుత్వ రంగ సంస్థలను దెబ్బ తీసి ప్రజాధనాన్ని అదానీకి కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం అర్రులు చాస్తోంది. ఒకవైపు అదానీ అవినీతిపై అంతర్జాతీయంగా విమర్శలు వెల్లువెత్తుతున్నా మరొవైపు అదానీ కొమ్ము కాయడానికి నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నది.

ఇకనైనా మోడీ ప్రభుత్వం ఈ అక్రమ ఒప్పందాన్ని రద్దు చేయాలి. ఎప్పటిలాగే విశాఖ పోర్టు నుండి ఆయిల్, గ్యాస్ దిగుమతి చేసుకోవాలి. ఈ అక్రమ కాంట్రాక్టు చేయడానికి కారకులైన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి